క్లుప్తంగా

బాధిత కుటుంబానికి సాయం



సాయం అందిస్తున్న మిత్రులు

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ గ్రామానికి చెందిన దేవుళ్ల శంకర్ ఇటీవల మరణించాడు. అతడితో కలిసి బెల్లంపల్లి రెసిడెన్షియల్ స్కూల్‌లో 1998–99లో పదోతరగతి, ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1999–2001లో ఇంటర్ చదివిన మిత్రులు రూ.70వేలు జమ చేశారు. బుధవారం శంకర్ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.70వేలను అందించారు. చుంచు పోశెట్టి, తోట లక్ష్మణ్, సురేశ్, సాగర్, సుభాశ్, శేఖర్, భాస్కర్, గంగాధర్, పోశెట్టి తదితరులు ఉన్నారు.

ఎస్టీయూటీఎస్ కార్యవర్గం

తానూరు: మండలకేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఎస్టీయూటీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా టి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ప్రకాశ్, ఆర్థిక కార్యదర్శిగా రావుల రవీందర్, అసోసియేట్ అధ్యక్షుడిగా మొయినొద్దీన్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సత్కరించారు. ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు భూమన్నయాదవ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

సమ్మె విరమించిన కార్మికులు

నిర్మల్‌టౌన్: నిర్మల్ మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు వేతనాల కోసం రెండు రోజులుగా చేస్తున్న సమ్మెను బుధవారం విరమించారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ వారితో సంప్రదింపులు జరిపి ఒక్క నెల జీతం చెల్లించడంతో కార్మికులు విధులకు హాజరయ్యారు.

మహిళల ఆరోగ్యం కోసం 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్'

నర్సాపూర్(జి): మహిళల ఆరోగ్య పరిరక్షణకు 'స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆస్పత్రిలో బుధవారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీఎంహెచ్‌వో రాజేందర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ సురేష్, నిర్మల్ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ గోపాల్‌సింగ్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమోద్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మలతో చైర్మన్, ఉపాధ్యాయులు

నిర్మల్‌ఖిల్లా: జిల్లాకేంద్రంలోని ఆదర్శనగర్‌లో ఉన్న అల్ఫోర్స్ ఈ–టెక్నో స్కూల్‌లో బుధవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల వద్ద విద్యార్థులు ఆడిపాడారు. బతుకమ్మ పండుగ సరికొత్తశోభ తెస్తుందని చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల నృత్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధుల విడుదలపై హర్షం

సారంగాపూర్: మండలంలోని బీరవెల్లి, ఆలూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు బుధవారం ప్రభుత్వం నిధులు విడుదల చేసినట్లు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. బీరవెల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి మరమ్మతుల నిమిత్తం 69.10లక్షలు, ఆలూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మరమ్మతులు, పునరుద్ధరణ పనుల కోసం రూ.32.50లక్షలు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన వివరించారు. దీంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వెయ్యిఉరులమర్రికి నివాళి

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రంలోని వెయ్యి ఉరుల మర్రివద్ద అమరవీరుల స్మారకస్తూపం ప్రాంగణంలో బుధవారం కవులు, కళా కారులు నివాళులర్పించారు. సాహితీవేత్తలు నేరేళ్ల హనుమంతు, శివప్రసాద్, కృష్ణంరాజు, పోలీస్ భీమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కావేరి గ్రంథాలయంలో రాంజీగోండ్ స్మారక సమితి, అప్పాల కావేరీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు అర్పించారు.

విలీన దినోత్సవం

భైంసాటౌన్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలీన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు షాహిద్, రాంచందర్‌రెడ్డి, సయ్యద్ బషీర్, సలీముద్దీన్ పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు పలుచోట్ల జాతీయ జెండాలు ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు దయానంద్, భూషన్, తోట సత్యం, చిన్నం సత్యం పాల్గొన్నారు.

ప్రజాపాలన దినోత్సవం



లక్ష్మణచాంద: పార్‌పెల్లి పాఠశాలలో..



భైంసారూరల్: ఎంపీడీవో కార్యాలయం వద్ద..



నర్సాపూర్(జి) తహసీల్దార్ కార్యాలయంలో..



జిల్లాకేంద్రంలోని జెడ్పీకార్యాలయంలో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీస్‌స్టేషన్లలో అధికారులు జాతీయజెండా ఆవిష్కరించారు. పాఠశాలల్లో సెప్టెంబర్ 17 ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. నిర్మల్‌లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జెడ్పీ సీఈవో గోవింద్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సోన్ పోలీస్‌స్టేషన్‌లో జాతీయజెండా ఆవిష్కరిస్తున్న సీఐ గోవర్ధన్‌రెడ్డి



కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో..



మామడ: దిమ్మదుర్తి పాఠశాలలో..



తానూరు: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో..



లోకేశ్వరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో..



దస్తురాబాద్ తహసీల్దార్ కార్యాలయం వద్ద..



కుభీర్‌లో జెండా వందనం చేస్తున్న అధికారులు

ఘనంగా విశ్వకర్మ జయంతి



ఖానాపూర్ మండలం రాజురాలో ..



కుభీర్‌లో జయంతి నిర్వహిస్తున్న సభ్యులు

జిల్లాలో బుధవారం విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కలెక్టరేట్‌లో విశ్వకర్మ చిత్రపటానికి రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కలెక్టర్ అభిలాష అభినవ్ పూలమాలలు వేశారు. అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, అధికారులు, తదితరులున్నారు. – సాక్షి నెట్‌వర్క్

ప్రధాని జన్మదిన వేడుకలు



ఖానాపూర్‌లో రక్తదాన శిబిరం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్, నాయకులు



కడెం మండలం ఎలగడపలో కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

జిల్లావ్యాప్తంగా బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. బాసర జ్ఞాన సరస్వతీ ఆలయంలో పూజలు చేశారు. కుంటాల మండలం మెదన్‌పూర్‌లో వృద్ధులకు నిత్యావసర సరుకులు అందించగా.. పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఖానాపూర్‌లోని తిమ్మాపూర్ పద్మశాలి సంఘ భవనంలో బీజేపీ ఆధ్వర్యంలో రక్తదానం, అయ్యప్ప ఆల యంలో అన్నదానం చేయగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్, నాయకులు పాల్గొన్నారు. భైంసాలోని ఎస్ఎస్ ఫ్యాక్టరీలో రక్తదా న శిబిరం నిర్వహించి ప్రభుత్వ ఏరియాస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. – సాక్షి నెట్‌వర్క్

సరిహద్దు గ్రామాల్లో అవగాహన

సాక్షి ఎఫెక్ట్..

తానూరు: సరిహద్దు గ్రామాలో చిరుతపులి సంచరిస్తూ పశువులను హతమారుస్తుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. దీనిపై ఈనెల 17న సాక్షిలో కలవరపెడుతున్న చిరుత శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అటవీశాఖ అధికారులు బుధవారం మండలంలోని హిప్నెల్లి, బోరిగాం గ్రామాల్లో పర్యటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రి ఆవులు, ఎడ్లు, మేకలను ఊరు శివారులో ఉంచకుండా ఇంటి పరిసరాల్లో కట్టేసుకోవాలని సూచించారు. వ్యవసాయ పనులకు వెళ్తే ఇద్దరు, ముగ్గురు కలిసి వెళ్లాలని సూచించార. హిప్నెల్లిలో చిరుత దాడిలో మృతి చెందిన మేక కళేబరం పరిశీలించి పంచనామా నిర్వహించారు. బీట్ అధికారి కృష్ణ, సెక్షన్ అధికారి లక్ష్మణ్, డీఆర్వో శంకర్ ఉన్నారు.



హిప్నెల్లిలో మాట్లాడుతున్న అటవీశాఖ సిబ్బంది

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

కడెం: మండలకేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులు తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు కాశవేని శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. రమణారెడ్డి, సత్తెన్న, సాయికుమార్, తిరుమల్, నగేశ్, భీమన్న ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ హాజరై మాట్లాడారు. అంకం మహేందర్, ఉపేందర్, మనోజ్, వెంకటేష్, శ్రీనివాస్, రాజు, గిరి, రమేష్, తదితరులు ఉన్నారు.

ముధోల్: మండలకేంద్రంలోని గాంధీచౌక్‌లో విమోచన దినోత్సవం నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు పోతన్న, భూమేశ్ తదితరులున్నారు.

పోషకాహారం అందించాలి



అంగన్‌వాడీ టీచర్లకు యూనిఫాం అందిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా/భైంసాటౌన్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ సంస్కారం, క్రమశిక్షణ నేర్పించాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ్ అభియాన్, అంగన్‌వాడీ టీచర్ల శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం టీచర్లకు యూనిఫాం అందజేశారు. సీడీపీవో రాజశ్రీ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నిర్మల్ ఎమ్మెల్యే పరామర్శ

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లిలో వెంకట్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి మృతి చెందాడు. బుధవారం బాధిత కుటుంబాన్ని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, గంగన్న తదితరులున్నారు.

'వీడీసీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి '

నిర్మల్: నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్‌లో గౌడ కులస్తులపై దాడులకు పాల్పడుతున్న వీడీసీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని.. అలాగే గౌడ కులస్తుల హక్కుల కోసం పోరాడుతున్న మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరును ఖండిస్తున్నామని, హైకోర్టు న్యాయవాది, మోకుదెబ్బ జాతీయ అధికార ప్రతినిధి బాలసాని సురేశ్‌గౌడ్ అన్నారు. బుధవారం నర్సాగౌడ్‌ను జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు పరామర్శించారు. జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములుగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులుగౌడ్, జాతీయ కమిటీ సభ్యులు మహారాష్ట్ర ఇన్‌చార్జి కదిరే ఆంజనేయులుగౌడ్, రాష్ట్ర కార్యదర్శి కొంద్ర మనోహర్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: నిజామాబాద్ జిల్లాలోని తాళ్లరాంపూర్‌లో గౌడసంఘం సభ్యులపై దాడిని ఖండిస్తున్నామని లక్ష్మణచాంద గౌడసంఘం సభ్యులు లింగాగౌడ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో మాట్లాడారు. లక్ష్మణచాంద, మామడ గౌడ సంఘం సభ్యులు నారాగౌడ్, రాజేశ్వర్‌గౌడ్,రమణ గౌడ్, బాబు, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ యాత్రాదానం..!

- మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- ప్రత్యేక నిధి ఏర్పాటు చేసిన సంస్థ

భైంసాటౌన్: ప్రయాణికులకు సేవలను మరింత చేరువ చేసేందుకు ఆర్టీసీ సంస్థ చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఇప్పటికే పలు ఆధ్యాత్మిక, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు టూర్ ప్యాకేజీ కింద ప్రత్యేక సర్వీసులు నడుపుతోంది. అంతేగాక పెళ్లిళ్లు, శుభకార్యాలకు సైతం ముందుగా బుక్ చేసుకున్న వారికి బబస్సులు నడుపుతోంది. తాజాగా యాత్రాదానం పేరిట మరో వినూత్న సామాజిక సేవ కార్యక్రమానికి సంస్థ శ్రీకారం చుట్టింది.

ఏమిటీ యాత్రాదానం..?

ఎవరైనా వ్యక్తులు తమ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, పండుగలు, ఇతర శుభదినాల సందర్భంగా వారి ఆనందాన్ని పంచుకునేందుకుగాను అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులకు తమ వంతు సాయంగా యాత్రాదానం చేయవచ్చు. అంటే, వారిని ప్రముఖ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు, విహార యాత్రకు తీసుకెళ్లేందుకు ఆర్టీసీకి విరాళం అందజేయడం ఈ కార్యక్రమ ఉద్దేశం. వారి వారి సంతోషకరమైన రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా అనాథలు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులు, ఇతరులకు సంతోషం కలిగించడం ద్వారా తమ ఆనందాన్ని పంచుకునేలా ఈ కార్యక్రమానికి ఆర్టీసీ రూపకల్పన చేసింది. వారు ఇచ్చిన విరాళం ఆధారంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సుల్లో విహారయాత్రలకు పంపవచ్చు.

– వ్యక్తులు వారి శుభదినం సందర్భంగా ఆరోజున తగిన మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు విరాళంగా అందజేస్తే, వారు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా 'యాత్రాదానం'పేరిట ప్రత్యేక నిధి ఏర్పాటు చేసినట్లు సంస్థ అధికారులు చెబుతున్నారు. ఈ సామాజిక సేవా కార్యక్రమంలో వ్యక్తులతోపాటు ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, వ్యాపారులు, ఇతరులు భాగం కావచ్చని సూచిస్తున్నారు.



సద్వినియోగం చేసుకోవాలి

సామాజిక బాధ్యతలో భాగంగా ఆర్టీసీ సంస్థ ఎండీ ఆదేశాల మేరకు యాత్రాదానం కార్యక్రమం చేపట్టింది. వ్యక్తులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఇతరులెవరైనా వారి పుట్టినరోజు, పెళ్లిరోజు, పండుగల సందర్భంగా అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థుల ఆనందం కోసం యాత్రాదానం చేయవచ్చు. వారిని విహారయాత్రలకు తీసుకెళ్లేందుకుగాను ఆర్టీసీకి విరాళం అందిస్తే వారికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తాం. పూర్తి వివరాలకు డిపోలో సంప్రదించాలి.

– హరిప్రసాద్, డీఎం, భైంసా

యాత్రాదానం పోస్టర్ ఆవిష్కరణ

భైంసాటౌన్: పట్టణంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో బుధవారం 'యాత్రాదానం'పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. భైంసా ఆర్టీసీ డీఎం హరిప్రసాద్, సిబ్బందితో కలిసి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్‌ను తన నివాసంలో కలిశారు. అనంతరం యాత్రాదానం కార్యక్రమం వివరించి ఆయన చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

బడిలో ఎన్నికలు

కుంటాల: మండలంలోని లింబా(కె) జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు నమూనా ఎన్నికలు నిర్వహించారు. హెచ్ఎం పురుషోత్తం, ఉపాధ్యాయులు సతీష్, రాజేశ్వర్, ప్ర దీ ప్, సంధ్యారాణి, భోజన్న, రఘునాథ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నమ్మండి ఇది రోడ్డే..



సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామ సమీపంలో సరస్వతి కాలువను ఆనుకుని ఉన్న రోడ్డు మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి చెరువును తలపిస్తోంది. ఈ మార్గంలో భారీగా వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. రోడ్డుపై నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందిపడ్డారు. అధికారులు రోడ్డుకు మరమ్మతు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

రిటైర్డ్ ఇంజినీర్‌కు పరామర్శ

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ఆదర్శనగర్‌కు చెందిన రిటైర్డ్ ఇంజినీర్ కామారావు జగదీశ్వర్ ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు నిర్మల్‌కు విచ్చేసిన ఆర్థిక సంఘం చైర్మన్ జగదీశ్వర్ ఇంటికి వెళ్లి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, నిర్మల్, సారంగపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు భీమారెడ్డి, అబ్దుల్ ఆది, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బీజేపీలో చేరిక

దస్తురాబాద్:మండలంలోని పేర్కపల్లె గ్రామానికి చెందిన పెర్క సంఘం జిల్లా అధ్యక్షుడు చంచు భూమన్న బుధవారం తన అనుచరులతో బీజేపీలో చేరారు. ఖానాపూర్‌లోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, లక్ష్మణ్, రాజు, వెంకటరమణ, రాజేందర్ తదితరులు ఉన్నారు.

మొక్కుబడిగా ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష

దస్తురాబాద్: మండలంలోని రేవోజీపేట, దస్తురాబాద్ గ్రామాల్లో బుధవారం మొక్కుబడిగా ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ సమైక్య సంఘం సభ్యులు లేకుండానే పంచాయతీ కార్యదర్శులు, హౌజింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అధికారుల సమాచారం లేక ఎవరూ హాజరు కాలేదు. ఈజీఎస్ ఏపీడీ నాగవర్ధన్, ఐకేపీ ఏపీడీ చరణ్‌దాస్, తహసీల్దార్ విశ్వంబర్, ఎంపీడీవో సునీత పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలని సూచించారు.

కళాశాలలో స్నాతకోత్సవం

నిర్మల్‌రూరల్: జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఐటీఐ కళాశాలలో బుధవారం స్నాతకోత్సవం నిర్వహించారు. ఆగస్టులో జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎంప్లాయిమెంట్, ట్రెయినింగ్ జిల్లా కన్వీనర్ కోటిరెడ్డి, కళాశాల చైర్మన్ ఆదిత్య సర్టిఫికెట్లను అందజేశారు. ప్రిన్సిపాల్ కష్ణమూర్తి, కళాశాల కార్యదర్శి చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీపీఓలుగా బాధ్యతలు స్వీకరణ

నర్సాపూర్(జి): మండలంలో జీపీఓ (గ్రామ పాలనాధికారులు)లుగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సాపూర్ (జి)–1లో పి.సుజాత, నర్సాపూర్ (జి)–2లో సీహెచ్. గోదావరి, రాంపూర్‌లో డి.జలంధర్ , టెంబు ర్ని లో ఎస్.శాంతన్, కుస్లీ (జి)లో.రాములు , గొల్లమాడలో సి.ముత్తన్న, నందన్‌లో ఎం.నిహారిక, చాక్‌పల్లిలో టి.సుమలత జీపీఓలుగా బాధ్యతలు స్వీకరించారు.

'గంగపుత్రులకు న్యాయం చేయాలి'

లోకేశ్వరం: మండలంలోని పిప్రి గ్రామ పెద్ద చెరువు కట్టకు గండి పడిందని.. మరమ్మతులు చేపట్టి తమకు న్యాయం చేయాలని గంగపుత్రుల సంఘం సభ్యులు కోరారు. బుధవా రం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భోజన్నకు వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, రసూల్ తదితరులు ఉన్నారు.

కుభీర్ ఎంపీవోగా పోశెట్టి

కుభీర్: కుభీర్ ఎంపీవోగా ఆర్.పోశెట్టి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో సాగర్‌రెడ్డి, అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.

భూమి కొలతల పాఠాలు

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు భూమి కొలతలపై అవగాహన కల్పించారు. బుధవారం సర్వేయర్ గంగారెడ్డితో కలిసి పాఠశాల స్థలం కొ లతలు, సర్వే, హద్దులను గుర్తించడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం సరిత, గణిత ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వీడీసీ కార్యవర్గం

కడెం: మండలంలోని ఎలగడప గ్రామాభివృద్ధి కమిటీ బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా రాపర్తి శ్రీనివాస్, సభ్యులుగా రెంటం రాజేశ్వర్, నర్సింగ్, రమేశ్, కర్నె శ్రీని వాస్, నాంపల్లి భూమారాజం, రాపర్తి లక్ష్మ ణ్, ఆలుగొండ గంగన్న, తొడిశెట్టి బాల య్య ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని గ్రామస్తులు సత్కరించారు.

పోస్టర్ ఆవిష్కరణ

బాసర: బాసరలో శ్రీ శారదీయ(దసరా) నవరాత్రి మహోత్సవాలకు ఆహ్వాన పత్రికను దేవస్థానం అధికారులు విడుదల చేశారు. ఈనెల 22న సోమవారం నుంచి వచ్చే నెల రెండో తేదీ(విజయదశమి) వరకు తొమ్మిది రోజులపాటు అమ్మవారి సన్నిధిలో జరిగే పూజ కార్యక్రమాలు భక్తులకు తెలిసేలా ఆలయ సిబ్బంది పోస్టర్లను ప్రదర్శించారు.